

ఎం. కామేశ్వరరావు

రాత్రంతా తన రెక్కలని దేశంమీద పరచి ఉంచిన చీకటి దేవత రెక్కలు విదుల్చుకుని ఎగిరిపోయింది. ఈ పన్నెండు గంటల్లో లోకంలో ఏ అఘాయిత్యం జరిగిపోయిందో తెలుసుకోడానికన్నట్టు పైపైకి వస్తున్నాడు ఉదయ భాస్కరుడు. భాస్కరుడి ఆగడానికి మొహం ఎర్రచేసుకుంది. తూర్పాకాశం. తెరలుతెరలుగా దిగిన మంచు పొరలు పొరలుగా విడిపోతోంది. మంచు తెరని ఛేదించుకొంటూ వీస్తున్న చిరుగాలి ఒంటిని కొరికి మరీ ముందుకు పోతోంది. ఎదురింటి వేపచెట్టుమీద కొమ్మ చివరో కుర్రాడు వేపకొమ్మలు విరుస్తున్నాడు. దంతధావనానికి కాబోలు! చెట్టుమీద తనగూడు ఉందేమో, ఒక కాకి, 'కావు', 'కావు'మని అరుస్తూ ఆ కుర్రాడి తల చుట్టూ తిరుగుతోంది. అది తన్ను కుంటనే కుర్రాడు గబగబ క్రిందకి దిగిపోయాడు కొమ్మలు తీసుకుని.

గదిలోపడుకున్న నాకు కిటికీగుండా ఈ దృశ్యాలన్నీ కనిపిస్తున్నాయి. మెలకువ వచ్చినా లేవకుండా అలా పడుకునే కిటికీ లోంచి బయటకు చూస్తూ పావుగంట గడిపేయడం నా దినచర్యలో ఒకభాగం. ప్రతిరోజూ మా శ్రీమతి, 'లేవండి మహాశయా! మొహం కడుక్కున్నాక తీరిగ్గా కుర్చీవేసుకుని అన్నీ చూద్దురుగాని! మళ్ళీ మళ్ళీ కాఫీ వెచ్చబెట్టడం నావల్లకాదు. మళ్ళీ తొమ్మిదింటికల్లా భోజనం కావాలాయె!' అంటూ సుప్రభాతం మొదలు పెడుతుంది. నేను కాస్సేపు బెట్టుచేసి మరీ లేస్తాను. కానీ ఇప్పుడు మేలుకొలుపు పాడడానికి శ్రీమతి లేదు. వాళ్ళ స్నేహితురాలి పెళ్ళట, అమాయ [illegible] మళ్ళీపెట్టి వారంక్రితమే పుట్టింటికి వెళ్ళింది. మరో వారందాకా ఊడిపడదు. తోడుగా నన్ను రమ్మంటే, 'నాకు సెలవు దొరకదు. నేను రాను' అని ఖచ్చితంగా చెప్పేశాను. (మనలో మనమాట నెలక్రితం సంక్రాంతికి అల్లుడికీ కూతురికీ బట్టలుపెట్టిన మధ్యతరగతి మామగారు మళ్ళీ ఏం పెట్టగలరు? పాపం మొహం!)

ఇంట్లో బియ్యంలేవని జ్ఞాపకం రాగానే ఉన్న బద్ధకం కాస్తా ఎగిరిపోయింది. జీతం రాగానే ఏభైరూపాయలు శ్రీమతి చేతిలో పెట్టి పుట్టింటికి సాగనంపాను. చిల్లర కొట్టువాడికీ, బొగ్గులవాడికీ, పాలమనిషికీ, ఇంటాయనకి నూటయాభై సమర్పించుకున్నాను. క్రితంనెల బియ్యం కొన్ని మిగిలాయి కాబట్టి బియ్యంకొందామని శ్రద్ధ పట్టలేదు. అనుకోకుండా మా ఆఫీసర్ గాడి (సారీ'గారి') కుమారతెల్లం పెళ్ళి ఒకటి వచ్చిపడింది. ఉన్న యాభైలో ముప్ఫై వైద్యాన్క్రింద సమర్పించుకున్నాను. (దేవుడికి సమర్పించుకుంటే ప్రసాదమైనా దక్కేది. ఇప్పుడు 'నువ్వు తెప్పించిన స్టీలు కంచమేనా?' అని మొహం

చిట్లించుకున్నాడు మా దేముడు) ఇరవైలో కరెంటు బిల్లుకి, కిరసనాయిలుకి, ట్రాన్సిస్టరులో బ్యాటరీ సెల్స్‌కి పదిహేను హుష్ కాకీ అయిపోయాయి. మిగిలిన ఐదూ బియ్యానికే పెట్టేస్తే కూరలకో ? చిల్లర కొట్టువాడు ధరలు ఎక్కువేసేస్తున్నాడని బాకీ పరిష్కారం చేసేసి ఈ నెలే వాడి పంజాలోంచి బయటపడ్డాను. అందుకే చౌకగా దొరుకుతున్న బియ్యం కొనుక్కోవటం సిన దురవస్థ పట్టింది.

'పేపర్' అనే కేకతోపాటు రాకెట్‌లా దూసుకువచ్చి మంచం మీదపడింది పేపరు. అది ఇంటాయన తెప్పించే పేపరు. నేను మరొకటి తెప్పిస్తాను. ఇంటాయన వెనక భాగంలో ఉండటంతో పేపరు కుర్రాడు వాళ్ళ పేపర్నికూడా మా మొహానే గిరవాటు వేసి వెళుతూ ఉంటాడు. రోజూ ఆయన పేపరు ఆయన కివ్వడం నాకు డ్యూటీ క్రింద అయిపోయింది. యాంత్రికంగా కళ్ళు పేపరుమీద పరుగులు తీస్తున్నాయి. ఒక పేజీ అంతా ఆక్రమించుకుని ఉన్న 'రావోయి నారాజా !' 'నేడే చూడండి' అనే ప్రకటన నాదృష్టి నాకర్షించి 'అరె, ఇవాళేనా ఇది రిలీజయ్యేది!' నాలో నేనే సంభ్రమంగా అనుకున్నాను. ఆపిక్చర్ రిలీజు కోసం నేను కంట్లో కాయలు కాచేలా ఎదురుచూస్తున్నాను. (అలా అని నాకంట్లో కాయలకోసం వెతక్కండి) ఆ పిక్చర్‌లో నా అభిమాన హీరో, హీరోయిన్లు మొదటిసారి కలిసివేస్తున్నారు. ఎందుకో ఆ పిక్చర్ రిలీజు చాలాసార్లు వాయిదాపడింది. నాకలలు పండించడానికి ఇవాళే వస్తోంది.

'కడుపులోకి లేదుగానీ, కళ్ళకి కావలసి వచ్చింది' ఎగతాళి చేసింది అంతరాత్మ.

'మరీ అంత తీసి పారేయకు. ఎక్కడయినా అప్పు పుట్టకపోదు' సర్ది చెప్పాను నేను.

'నీ మొహానికి నెలమధ్యలో ఎవరిస్తారు?'

'ఏం? నా మొహానికేం తక్కువ? ఇవ్వగలిగిన వాళ్ళే ఇస్తారు?'

'ఇంతకీ నీకు కావలసింది తిండికా, సినిమాకా ?'

'రెంటికీ' ఇంకా అలాగే కూర్చుని ఉంటే దీనికి ముగింపులేదని పేపరు తీసుకుని లేచాను. ఇంటాయన వాటానవైపు వెళుతూ ఉంటే ఒక ఆలోచన వచ్చింది,

# మాగ్నెట్

ఆయనకి సినిమాలంటే తెగపిచ్చి (నాకు లేదనికాదు) ఆయన చెవిలో ఈ శుభవార్త వేస్తే ఐస్సైపోయి అడగ్గానే పదో పదిహేనో సర్దవచ్చు.

'మీరు చూద్దామనుకుంటున్న మంచి సినిమా వచ్చింది' కుళాయిదగ్గర మొహం కడుక్కుని తుండుతో తుడుచుకుంటున్న ఇంటాయనతో 'మంచి' అనేమాటను నొక్కి పలకుతూ అన్నాను. ఆయన సస్పెన్స్ భరించలేక 'ఏమిటి? ఏమిటి?' అంటూ ఆత్రుతగా అడుగుతాడని నాకు తెలుసు !

'ఇప్పుడు సినిమాలాగే ఉంది నా పని ! తల్లీ కూతుళ్ళిద్దరూ మాట్లాడుకుని మరీ రెస్టు తీసుకున్నారు. ఈ మూడురోజులూ వంటిల్లే నాకు సినిమాహాలు' నా చేతిలో పేపరు తీసుకుని చికాగ్గా లోపలికి వెళ్ళిపోయాడు ఇంటాయన. ఆయన అవస్థకి జాలివేసింది. మరి నన్ను చూసి జాలిపడేదెవరు?

గబగబ మొహం కడిగేసుకుని, కాఫీ పెట్టుకోడానికి బద్ధకంవేసి, ఇంటికి తాళం పెట్టి సందుమొగలో ఉన్న హోటల్‌కి దారి తీశాను. రోడ్డు కటూ, ఇటూ రంగు రంగు బట్టల్లో, రకరకాల ఫోజుల్లో, 'రావోయి నారాజా' అంటూ నా అభిమాన హీరోయిన్ నన్నే పిలుస్తోంది.

'వచ్చేస్తున్నా, వచ్చేస్తున్నా' అని గొణుక్కుంటూ హోటల్‌లోకి అడుగు పెట్టాను.

'మీలాంటివాళ్ళు వస్తేనే కదండీ మాకూ కొంత...' మాట పూర్తిచేయకుండానే గా(పా)ర పళ్ళు బయటపెట్టి హీ, హీ అని గుర్రంలా సకిలించాడు మేనేజరు.

'నీ దరిద్రపుగొట్టు మొహమే చూసి రావాలి' మనసులో నా అభిమాన హీరోయిన్ మొహంతో వాడి మొహాన్ని పోల్చుకుని అసహ్యించుకున్నాను; (మగవాణ్ణి హీరోయిన్ మొహంతో పోల్చడం ఏమిటా అని మీకు సందేహం రావచ్చు. అప్పుడు నా మదిలో నా హీరోయినే ఉండటంచేత ఆమెతోనే పోల్చుకున్నాను. ఈ మాట మా శ్రీమతి దగ్గిరనేరు, జాగ్రత్త !!)

పాంబారుతోసహా రెండిడ్లీలు లాగించేసి కషాయంలాంటి కాఫీ గటగటా తాగేసి మళ్ళీ బయటకువచ్చి పడ్డాను. (బిల్లు చెల్లించేలెండి!) మళ్ళీ అనేక ఫోజుల్లో 'రావోయి నా రాజా!' అంటూ దీనంగా అడుగుతోంది నా హీరోయిన్ (అభిమాన) ఇక చూడలేక కళ్ళు మూసేసుకుని 'సాయంత్రం ఆరు కొట్టగానే వచ్చేస్తాను దేవీ' అని మనసులోనే అనుకుని గబగబ ఇంటికి వచ్చేశాను.

'వాగ్దానం అయితే చేసేసావుగాని ఎలా వెళతావు?' అనుమానం వెలిబుచ్చింది అంతరాత్మ.

'నువ్వు నోరు మూసుకో! నా కన్నీ తెలుసు. ఎలాగో ఒకలా వెళతాను' చిరాగ్గా కసిరి, బరబరా గడ్డం గీయడం మొదలు పెట్టాను. కళ్ళముందు దీన వదనంతో, ఎగురుతోన్న జుట్టుతో, చేతులు రెండూ ముందుకుచాచి, 'రావోయి నా రాజా !' అంటూన్న హీరోయిన్ కదలాడింది. ఖస్సుమని తెగింది బ్లేడు; గాయాన్నికూడా లెక్క చేయకుండా మన్నగా గీసేశాను గడ్డాన్ని!'

'ఇవాళ ఆదివారమే! అందరూ ఇంటి దగ్గిరే ఉంటారు. ఎవరో ఒకళ్ళు అడిగితే సర్దకపోరు' బాత్‌రూమ్‌లో పనిమనిషి కాచిపెట్టిన నీళ్ళు వంటిమీద పోసుకుంటూ తృప్తిగా అనుకున్నాను.

నీట్‌గా టాయిలెట్ అయి ఇంటికి తాళంవేసి రోడ్డుమీదకు వచ్చాను. ఎండ మెల్లగా ఎక్కబడుతోంది. ఎవరో తరుముకు వస్తున్నట్లు హడావిడిగా అటూ ఇటూ సైకిళ్ళమీద, రిక్షాలలో, కార్లమీద జారుకుంటున్నారు జనం. ఆదివారం కాబట్టి స్కూలు పిల్లలు యూనిఫారాలతో కనబడటం లేదు. 'ఎక్కడికి వెళ్ళాలి?' మొదటిసారిగా ప్రశ్నించుకున్నాను.

'చంద్రం దగ్గిరకెళితే? వెళ్ళవచ్చు: కానీ చాలాదూరం. ఎక్కడా దొరక్కపోతే వెళ్ళవచ్చు. రాజానడిగితే? వాడు మొన్ననే ఆఫీసులో ఎవర్నో అడుగుతూ కనబడ్డాడయె. పోనీ వెంకట్రావు నడిగితే? 'మతి మరుపు కాకపోతే వెంకట్రావు మొన్ననే నాలుగ్రోజులు సెలవుపెట్టి తిరపతి కెళ్ళాడు. మరి ఎవరిదగ్గిర కెళ్ళాలి చెప్మా? సందు చివర ఉన్న ఉమాపతి సంగతో? వాడి మొహం, నలుగురు పిల్లలున్నవాడు నాకేమి

(34వ పేజీ చూడండి)

న్నాడు. కానీ ఆఫీసులో అందరూ వాడు చాలా డబ్బున్నవాడని చెప్పుకుంటారు. పెళ్ళాం తరఫున చాలా ఆస్తి కలిసిందట! కానీ వాడి నలుగురు పిల్లలూ ఎప్పుడూ పేలికల్లాంటి బట్టలు కట్టుకుని కొట్టుకుంటూ తిరుగుతూ ఉంటారు. పెళ్ళానికికూడా ఒక మంచి చీరలేదు. ఎప్పుడూ రంగు వెలిసిపోయిన మాసి కల్లాంటి చీరలు కట్టుకుని ఉంటుంది. అవయినా రెండు కాబోలు ఉన్నాయి. వీడుకూడా ఇక్ష్వాకుల కాలంలో కుట్టించుకున్న బట్టలే ఇప్పటికీ కడతాడు. ఇంట్లోకూడా సామానేమీ లేదు. అల్యూమినియం గిన్నెలు, విరిగిన కుర్చీలే కళ్ళకి కనబడతాయి. నాకుమాత్రం వాళ్ళు నిజంగా డబ్బుకి ఇబ్బంది పడుతున్నారనిపిస్తుంది. కాని చంద్రం మాత్రం. 'వేషం, నెలకి రెండువందలయాభై వస్తూంటే ఏం చేస్తున్నట్టు, ఏదో లొసుగు ఉంది' అంటాడు.

కాని ఒకమాట అడిగేస్తే తీరిపోతుంది. ఎక్కడికో సగానికి వెళ్ళక్కరలేదు కదా అని ఉమాపతి ఇంటివైపు నడిచాను. అది ఒక చిన్న పెంకుటిల్లు, గూభ్యంలా ఉంటుంది. ఇప్పుడో, అప్పుడో కూలడానికి సిద్ధంగా ఉన్నట్టు ఉంటుంది. అరుగుమీద పెద్దబ్బాయి, మూడోపిల్ల నెత్తిన ఎందుకో మొదుతున్నాడు. ఆ పిల్ల అన్నగారి జుత్తు గుప్పిట్లో చిక్కించుకుని గుంజుతూ తాను విజేతనని నిరూపించుకొంటోంది. పెద్దాడు చెల్లెల్ని ఒక్క తోపుతోసి లోపలికి పారిపోయాడు; క్రిందపడ్డ ఆ పిల్ల ఘొల్లుమంటూ సివంగికూనలా పెద్దాడిని పట్టుకోడానికి లోపలికి పరిగెత్తింది.


దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత-డి.గోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్

మద్రాసు—17.


# మహా గ్రేట్

(16వ పేజీ తరువాయి)

గుమ్మంలో నిలబడ్డ నాకు, 'ఆగండి' అన్న గదమాయింపు వినబడింది. ఉలిక్కిపడి చుట్టూ చూశాను. ఎవరూ లేరు.

'ఈ సంగతి తేల్చి మరీ వెళ్ళండి' ఇప్పుడు మాటలు లోపలి ఉమాపతిభార్య అంటూన్నవని సులభంగా గ్రహించ గలిగాను.

'మీకే అన్నీ దులిపేసుకుని చక్కా పోతారు. తరవాత వీళ్ళని సముదాయించలేక నేను చావాలి!' మళ్ళీ అంది ఆవిడ,

'ప్లీజ్. సుమీ. నువ్వే ఎక్కడో (ప్రయత్నిం)చేయి. నెలమధ్యలో అప్పుతెస్తే నెలాఖర్లో దొరికేదెట్లా?' దీనంగా ఉన్న ఆ గొంతు ఉమాపతిది.

'మీకు ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు అర్థంకాదు? పట్టుమని జీతాలువచ్చి పది రోజులు గడవకుండానే రెండుసార్లు బియ్యం అప్పుతెచ్చి, మూడోసారి అప్పుకు బయలు దేరితే వాళ్ళేమనుకుంటారు? ఆ అప్పు తీరిస్తేగాని మళ్ళీ తేవడానికి వల్లకాదు. ఏంచేస్తాం? ఎప్పుడూ ఉన్న తద్దినమేగదా. పాతిక రూపాయలు ఎక్కడో చూడండి.'

'ఒక్కసారి పాతిక అంటే మాటలా? అప్పట్లు చిన్న జొన్నపిండి ఉందన్నావు కదూ! ఈ పూట ఎలాగో గడిపేయి. ఈలోగా ఎక్కడో చూస్తానులే' అనే మాటలతోపాటు ఉమాపతి బయటకు వచ్చాడు.

నన్ను చూస్తూనే మొహంమీద నవ్వు అనే ముసుగుని కప్పుకుని, 'హలో శేఖర్. ఏమిటిలా వచ్చావు. అలా నిలబడిపోయావేం? లోపలికిరా!' అంటూ ఆహ్వానించాడు.

నేను పట్టుపడిపోయిన దొంగలా సిగ్గుపడి, 'ఏమీలేదు. ఇలా వెళుతూ ఒకసారి కనబడి పోదామని వచ్చాను, వెళతాను' అన్నాను విరిగినమెట్లు దిగుతూ!

'ఉండరా నేను ఇలా వస్తాను' అరిగిపోయిన చెప్పులు వేసుకుని వెనకాలే వచ్చాడు ఉమాపతి. ఇద్దరం ప్రక్క ప్రక్కనే నడుస్తున్నాం. వాడు ఏమడుగుతాడో నాకు తెలుసు. నాకు కావలసిందే వాడూ అడుగుతాడు. ఇద్దరం ఒకే గూటి పక్షులం.

'ఏమీ అనుకోకపోతే ఒకటి అడుగుతానురా' నాంది పలికాడు ఉమాపతి.

అడిగాక లేదనేకన్నా ముందే నా పరిస్థితి చెప్పేస్తే బాగుంటుందనిపించింది నాకు. 'నా మాట కూడా ఒకటి విని ఏమి అడగా అనుకొంటున్నావో విన్నంకోవలంగా అడుగు! ఎలాగో ఒకలా పదిహేను రూపాయలు పద్దు. వీలు చూసుకుని ఇచ్చేస్తా' గోడల మీద వాల్‌పోష్టర్లు చూస్తూ అన్నాను.

ఆ మాటకి వాడి మొహంలో ఎన్ని రంగులు మారి ఉంటాయో ఊహించుకోగలిగాను.

'నేను అడగబోయేది అదే 'హిహి'మని జీవంలేని నవ్వు నవ్వి. 'సరే ఛాయ్, పనుంది అలా వెళ్ళి వస్తా' రోడ్డు క్రాస్ అయిపోయాడు ఉమాపతి.

స్పీడ్‌గా వస్తున్న స్కూటర్ నా ప్రక్కనే ఆగడం నేను గమనించలేదు. 'ఇంటి దగ్గరే ఉండరా, ఇప్పుడే ఐదు నిముషాలలో వచ్చేస్తా' అనేసి తుర్రుమని ఎగిరి పోయాడు చంద్రం. వెదకబోయిన తీగ కాలికి తగిలినట్లయింది. ఇక ఎక్కడికీ వెళ్ళనక్కరలేదు. ఇంటికే వచ్చి చంద్రం ఇస్తాడు. ఆహా, ఏమి సుదినం ఈ రోజు. అనుకుంటూ ఇంటికి వచ్చేశాను. ఐదు నిముషాలకి వస్తానన్న మనిషి గంటన్నరయినా పత్తా లేదు. ఈ లోపులో ప్రక్క హోటల్‌లో మండుతున్న కడుపులో ఇంత బూడిద పోసుకుని వచ్చి మంచంమీద వాలాను.

అడగ్గానే డబ్బు ఇచ్చేశాడు చంద్రం. నీట్‌గా తయారై సినిమాకి వెళ్ళాను. హాలు నిండా నా అభిమాన హీరో, హీరోయిన్ల బోర్డులే. మా శ్రీమతి 'ఆ హీరోయిన్ చిన్నప్పుడు మా క్లాస్‌మేటే! చీమిడి ముక్కుతో, చింపిరి జుట్టుతో, చిరిగిన బట్టలతో క్లాస్‌కి వచ్చేది. మాష్టారు ఆ పిల్లని కొట్టనిరోజే ఉండేది కాదు.' అనేది నవ్వుతూ. నేను నమ్మలేదు. నన్ను ఉడికించడానికే అలా అంటోందని నాకు తెలుసు.

ఎలాగో టికెట్ కొనుక్కొని లోపలికి వెళ్ళాను. సినిమా మొదలు అవకుండానే 'హీరో, హీరోయిన్లు వచ్చారు.' 'హీరో, హీరోయిన్లు వచ్చారు' అని ఒకటే గోల. చూస్తూండగానే హీరో హీరోయిన్లిద్దరు మెరుపులా స్టేజిమీదకు వచ్చారు. ఎగిరిపడు తూప్పు ఉన్నాన్ని ఎలాగో పట్టి

కూర్చోబెట్టారు. హీరో టెరికాట్ సూట్‌లో టిప్‌టాప్‌గా ఉన్నాడు. హీరోయిన్ గులాబీ రంగు నైలెక్స్ చీరలో ముగ్గులా ఉంది. ఇంతలో హీరోయిన్ మైక్ ముందు నిలబడి, చీర కుచ్చిళ్లు సరిచేసుకుంటూ, 'ప్రేక్షక మహాశయులారా! నేను చిత్రసీమలోకి ఎలా ప్రవేశించానంటే...' అంటూ మొదలుపెట్టింది. నా చెవులకి ఆ మాట లేమి వినబడటంలేదు. హీరోయిన్ అందాన్ని కళ్ళప్పగించి చూస్తున్నాను.

స్పీచ్‌లో మధ్య నా పేరు విని ఉలిక్కిపడ్డాను. అవును. సందేహం లేదు. 'చంద్రశేఖర్' అని స్పష్టంగా అంటూంటేనూ!

'నాకు సౌజన్య చెప్పింది. 'మా వారు ఈ ఊళ్లోనే ఉన్నారు. నీ సినిమాలంటే పడి చస్తారు. మొదటిరోజు మొదటి ఆటకి రాకుండా మానరు' అని. దయచేసి 'చంద్రశేఖరుగారు వచ్చిఉంటే ఒక్కసారి వేదిక మీదకు రావలసిందిగా ప్రార్థిస్తున్నాను. నన్ను అంతగా అభిమానించే ఆయనని, మా సౌజన్య భర్తగారిని చూడాలని ఉంది. దయచేసి 'చంద్రశేఖర్'గారిని వేదిక మీదకు రావలసిందిగా కోరుతున్నాను' హీరోయిన్ ఉపన్యాసం ఆపేసి హాలులో నాలుగువైపులకి పరికించి చూస్తోంది. హాలంతా సూది పడితే వినపడేంత నిశ్శబ్దం ఆవరించుకుంది.

'చంద్రశేఖరంగారూ, ప్లీజ్' మళ్ళీ అభ్యర్థించింది హీరోయిన్.

నేను లేచి నిలబడ్డాను. ఏ శక్తి అలా లేపి నిలబెట్టించిందో నాకే తెలియదు. అందరూ నన్నే చూస్తున్నారు. ఆ చీకట్లో అందరి మొహాల్లోనూ తాండవిస్తున్న ఈర్ష్యా భావాన్ని గమనించలేనంత వెర్రివాణ్ణి కాను నేను. వేదికమీదనుంచి హీరోయిన్ నన్నే చూస్తోంది. అడుగులో అడుగు వేసుకుంటూ వేదికదాకా నడిచాను.

'వాట్ ఎ హేన్డ్‌సమ్ పర్సనాలిటీ! పైకి రండి' తీయగా ఆహ్వానించింది నా అభిమాన నటి. చెక్క మెట్లు ఒక్కొక్కటీ ఎక్కుతున్నాను. చివరి మెట్టు మీద కాలు పెట్టగానే ఫెళ ఫెళ లాడుతూ విరిగిపోయింది ఆ చెక్కమెట్టు. అంతే! దొర్లుతూ క్రిందకు జారిపోయాను. కెవ్వుమంది హీరోయిన్, అంతా గల గొల ధ్వని.

# మా గెస్ట్

దబ దబ బాదుతున్న తలుపు చప్పుడికి ఉలిక్కిపడి లేచి కూర్చున్నాను. నేను నా గదిలోనే మంచం మీద ఉన్నాను. బయట ఎండ తీక్షణంగా ఉంది. అంటే ఇదంతా పగటి కల అన్నమాట! మరి తలుపు బాదినట్లు చప్పుడో? ఆ అనుమానం తీర్చడానికన్నట్లు మళ్ళీ ధన ధన మని తలుపుల మీద శబ్దం అయింది. ఆవలించుకుంటూ వెళ్ళి తలుపు తెరిచాను. బయట చంద్రం నిలబడి ఉన్నాడు. ఎక్కడెక్కడ తిరిగాడో మొహం ఎర్రగా కంది ఉంది. ఉంగరాల జుట్టు నుదుటిమీద అందంగా పరుచుకుంది.

'ఉగ్రావా? ఏదయినా మింగావేమోనని హడలి చచ్చాను. నీలు అంత మొద్దు నిద్ర ఏమిటిరా?' మందలిస్తూ నన్ను తోసుకుని లోపలికి వచ్చాడు.

'సారీ, అది సరేగానీ నువ్వు ఐదు నిముషాల్లో వస్తానని ఇప్పుడా రావడం?' అన్నాను మంచం మీద కూర్చుంటూ.

కుర్చీ మీద కూర్చున్న చంద్రం బూటు కాళ్ళని కిటికీ మీద పెడుతూ, 'ఏం చేయను. నేను హాస్పటల్‌కి వెళ్ళగానే పెయిన్స్ వచ్చాయి. సరిగ్గా గంట క్రితం డెలివరీ అయింది. మగపిల్లవాడు' మామూలుగా అనేసినా వాడి మొహంలో ఒక విధమైన గర్వం తొంగి చూసింది. నా పెళ్ళికి సరిగ్గా సంవత్సరం ముందే వాడి పెళ్ళి జరిగింది. అంటే పెళ్ళయిన ఏడాదిన్నరకే తండ్రి అయ్యాడన్న మాట!

'ఎవరికి? నీకా మీ ఆవిడకా?' జోకు జోకేనని అనుకున్నాను.

చంద్రం మాత్రం మొహం చిట్లించి, 'పరిహాసాలు తరవాత ముందు ఈ సంగతి చెప్పు, పిల్లాడు 'మఖ' నక్షత్రంలో పుట్టాడు. నేను పిల్లాడిని చూడడానికి ఏమైనా అభ్యంతరం ఉంటుందా? శాంతి చేయించుకోవడం లాంటి తతంగం ఏమైనా ఉంటుందా' తిన్నగా కూర్చుంటూ అడిగాడు.

'ఇది మరీ బాగుంది, నాకేం తెలుసు. నేనేమైనా 'శాంతులు' చేయించేవాడినా. అది తెలిసినా బాగానే ఉండును. నీలాంటి చదువుకున్న కుర్రవాళ్ళ దగ్గిర బాగా వేగడించవచ్చు' అన్నాను నేను.

'ఆవహోయ్ నీ సావ! ఏదో బ్రాహ్మణుడివి కదా తెలుసుంటుందని అడిగాను. ఏ పురోహితుణ్ణి అడిగి రూపాయి పారేస్తే చెబుతాడు' లేచి నిలబడ్డాడు చంద్రం.

'ఆ చేత్తోటే నా మొహాన కూడా పదో, పదిహేనో పారేయ్. నీలు చూసుకుని వడ్డీతోసహా చెల్లిస్తా' సందులో సందని అడిగాను.

'ఇంకా వడ్డీ వ్యాపారం మొదలు పెట్టలేదులే చిల్లరనోట్లు ఉన్నాయో లేవో'. టెరికాట్ పాంట్ జేబులోంచి తళ తళ లాడుతూన్న ఖరీదైన పర్సు పైకి తీశాడు చంద్రం. రెండు వందరూపాయల నోట్లు, ఒక ఇరవైరూపాయల నోటు, ఒక ఐదు నోటు, నాలుగైదు చిల్లరనోట్లు ఉన్నాయి.

# ఏం సాధించాం పాతికేళ్లలో?

స్వాతంత్ర్యం వచ్చి పాతికేళ్ళు నిండింది.
భారతవీర చరిత్ర కూడా అక్కడే ఆగిపోయింది
'మా తాతలు నేతులు తాగారు
మా మూతులు వాసన చూడండి' అంటూ
ఏటేటా చంకలు కొట్టుకోవడం
కవులూ, గాయకులూ, గొంతు వించుకుని
వేదికల మీద ఏడాదికొకసారి గతాన్ని మననం
చేసుకోవడం తప్ప,
మనం సాధించింది ఏముంది ఈ పాతికేళ్లలో?
చెప్పుకోవడానికి ఏం మిగిలింది ఇంకా మనలో?
ఎటు చూసినా అశాంతి
ఏం చేసినా అసంతృప్తి
న్యాయానికి స్థానం లేదు.
నిజాయితీకి నిలువ నీడ లేదు.
అధిగమిస్తూన్న ధరలనందుకో లేక,
ఆకలి మంటల కోర్చుకో లేక,
అన్యాయాలు, అక్రమాలు చేసే
ప్రజా వాహిని నావలేక పోతున్నాం.
అదుపులో పెట్టి అన్నిటినీ కూర్చలేకపోతున్నాం.
ఐకమత్యం పేరిట అనేక ప్రసంగాలు చేస్తూ
పార్టీలను పెట్టి అందంగా పోట్లాడుకుంటున్నాం
కక్ష్యలు పెంచుకుంటూ
లక్ష్యాలు మరచి పోతూ వున్న
మానవాళిని మార్చలేక పోతున్నాం.
ఇదేనా మనం సాధించింది ఈ పాతికేళ్లలో?
ఇంకేం చెప్పుకుంటాం ముందు ముందు
రాబోయే ఏళ్లలో?
గతాన్ని వల్లె వేసుకోవడం తప్ప!!


—శారదా అశోకవర్ధన్


ఇరవై రూపాయల నోటు నా చేతికిస్తూ 'చాలా?' అని అడిగాడు. చాలన్నట్లుగా తల ఊపాను. చంద్రం దగ్గర ఉన్న సుగుణం అదే. డబ్బుందని అహంభావం లేదు. అడగ్గానే ఎందుకు? ఎప్పుడిస్తావు? అనే ప్రశ్న అడగకుండానే ఇచ్చేస్తాడు. ఇచ్చి నప్పుడే తీసుకుంటాడు. ఈ లోపల ఇమ్మని వత్తిడి చేయడు.


'వెళ్తొస్తా'నని చెప్పి స్కూటర్ మీద వెళ్ళిపోయాడు చంద్రం. చేతిలో ఉన్న ఇరవై రూపాయల నోటు గాలికి రెప రెప లాడుతోంది. 'ఫరవాలేదు. ఈ ఇరవై రూపాయలతోటి పది రోజులు గడిపేయవచ్చు. ఈ లోపులో నా కథ డబ్బు రాక పోదు' మనసులోనే అనుకున్నాను-(అన్నట్లు నేను 'రచయిత'నని మీకు చెప్పలేదు కదూ. సారీ, అప్పుడప్పుడు చేయి దురద పెడితే ఏదో గోకేస్తూ ఉంటా లెండి!) ఇరవై రూపాయల నోటుని సాయంత్రం సినిమాలో మార్చే ఉద్దేశ్యంతో హేంగర్‌కి తగిలించి ఉన్న పాంట్ బాక్ పాకెట్‌లో పెట్టాను.

* *

ఫస్ట్‌డే సినిమాహాలు దగ్గర జనం కొట్టుకొంటున్నారు. అంత రష్‌ని చూడటం నా జీవితంలో మొదటిసారి. థర్డ్‌క్లాస్ క్యూలో నిలబడ్డాను. అది తప్ప మరేదీ దొరకదు. దానికే హనుమంతుడి తోకలా ఉంది క్యూ. ఆడవాళ్ళకి ముందు ఇస్తున్నారు టిక్కెట్లు. ప్రతి చోట 'లేడీస్ ఫస్ట్' అనే పేరుతో అన్యాయం జరిగిపోతోంది. కొన్నాళ్ళు పోయాక మన మంతా 'జెంట్స్ ఫస్ట్' 'పురుషులకు స్త్రీలతో సమానంగా హక్కులుండాలి' అనే నినాదాలు చేయవలసి వస్తుందేమో ? చిన్న సైజు ముష్టియుద్ధం తరవాత టికెట్ దొరికింది. అప్పటికే న్యూస్‌రీల్ బిగిన్ చేసేశారు. హౌస్‌ఫుల్ అయిపోయింది. ఎక్స్‌ట్రా కుర్చీలు వేసేశారు ఎలాగో తంటాలుపడి ఒక మురికి ఎక్స్‌ట్రా కుర్చీని సంపాదించుకోగలిగాను. తీరా కూర్చున్నాక అది అటూ ఇటూ కదలడం మొదలు పెట్టింది. దానికితోడు ముందు దగ్గరగా కుర్చీలు వేసేశారేమో కాళ్ళు జాపుకోవడానికి వీలు లేకపోయింది. అలాంటి కుర్చీలో ముడిచిపెట్టుకుని ఎలా కూర్చుంటాం? పోనీ కుర్చీ మార్చుకోవాలన్నా వీలు లేకుండా నాకు రెండు ప్రక్కలా, వెనకాల,







## మూత్రము తరచుగా విసర్జిస్తున్నారా?

(Sal Sal Boo

"యూరిటోన్ బిళ్ళలు" ప్రాచీన కాలం నుండి ప్రఖ్యాతిచెందిన యునాని వైద్యవిధానంలో అపూర్వమైన వనమూలికలు, ఓషధులతోను, కషాయములతోను శాస్త్రీయంగా తయారైన బిళ్ళలు— ఈ వ్యాధి నిర్మూలించగలవు.

"యూరిటోన్" సాదువైనది. నిరాపాయమైనది. సులభంగా తీసికోవచ్చును. ప్రత్యేక ఆహారనియమాలు లేవు. సామాన్య ఆరోగ్యంకలవారుకూడా ఈ మందులో శక్తినిచ్చే గుణముకలదు గాన, వాడవచ్చును. వివరములకు కేటలాగుకు వ్రాయండి. ఉచితంగా పంపెదము. ధర: 40 బిళ్ళలుగల సీసా రు.10 మాత్రమే. ప్యాకింగ్ అండ్ పోస్టేజి రు. 2 అదనం. ఒకేదఫా 2 లేక అంతకు మిన్నగా సీసాలకు ఆర్డరు పంపువారికి పోస్టేజి ఉచితం.

BARRYS'(HERBAL)LABORATORIES(A.P.)
G.P.O. BOX NO. 107, Calcutta.

## మాగ్నెట్

ముందూ అన్నీ ఎక్స్‌ట్రా ఖర్చులు. అదీ గాక సినిమా కూడా మొదలయిపోయింది. ఏం చేస్తాం? వచ్చినట్టు చూడాలి.

ఎంతో బాగుంటుందని ఎక్స్‌పెక్ట్ చేసిన ఆ సినిమా పరమ బోరుగా ఉంది. ఈ మధ్య ప్రతిసినిమా ఇలాగే అవుతోంది. చాలా బాగుందన్న పత్రికల వ్రాతలని చూసి మొదటిరోజు పరిగెత్తడం ఇంటికెళ్ళగానే ఒక ఏస్ప్రో బిళ్ళవేసుకుని, ఇంత టీ త్రాగి, భోజనం చేయకుండానే పడుకోవడం. మళ్ళీ క్రొత్త సినిమా రిలీజవగానే బాగుంటుందనుకుని బయలుదేరడం.

హీరోయిన్ ధనవంతుల బిడ్డ. హీరో కటిక దరిద్రుడు. ఇద్దరిమధ్య ప్రేమ అంకురించింది. ఎలా ఆ ప్రేమ పుట్టిందో సరిగా కారణం కల్పించలేని సినిమా రచయిత హీరో, హీరోయిన్ల ఇద్దరిచేతా 'ప్రేమ గుడ్డిది' అని ఒక డైలాగ్ పలికించి సరిపుచ్చాడు. కానీ చూసేవాళ్ళు గుడ్డివాళ్ళు కారు కదా! ఇక హీరోయిన్ 'రావోయి నారాజా!' అనే టైటిల్ సాంగ్‌తోపాటు కుప్పిగంతులువేస్తూ హీరోని జూవాలజికల్ పార్క్‌నుంచి, బృందావన్‌గార్డన్స్‌కి అక్కడినుంచి ఊటీకి తరవాత కాశ్మీర్‌కి తీసుకెళ్ళి చివరికి తిరుపతి కొండకి చేర్చింది. (ఈ చిత్ర నిర్మాతకూడా ఆఖరికి అక్కడికే చేరుకోవాలేమో?)

'ఈ పెళ్ళి జరగటానికి వీల్లేదు' క్లోజప్‌లో శాసించాడు హీరోయిన్ తండ్రి. అదొక్కటే ఆ ఏక్‌స్ట్రా ఏక్టర్ క్లోజప్ సీన్.

'ఆయనే నా దైవం. ఆయనతోటే నా లోకం' అంటూ హీరోయిన్ హీరోతో కట్టుబట్టలతో బయలుదేరింది. ఆ దరిద్రపు హీరోతో గుడిసెల్లో కాపరముంటూ 'గృహమే స్వర్గసీమ' అంటూ డ్యూయెట్ పాడుతూ, పాట ముగిసేలోపల ఇద్దరు పిల్లల తల్లి అయింది. హీరోకి ఏ ఉద్యోగం దొరక్క, హీరోయిన్ని దాని ఖర్మకి దాన్ని వదిలేసి వెళ్ళి మిలటరీలో చేరాడు. ఇక హీరోయిన్ పాట్లు మొదలయ్యాయి. ఒక రోజు ఇంట్లో బియ్యంలేవు. అన్నం వండలేదు. చిన్నపిల్లలిద్దరూ 'అమ్మా! ఆకలి' అని ఏడుస్తూ హీరోయిన్ కొంగు లాగారు. హీరోయిన్ ఏడుస్తూ గూడా గ్లామర్ కురిపించేసింది. ఒక్భ్యామిలియం తిన్నే మాత్రలేశాడు హీరోయిన్ చిన్నకొడుకు. అంతే! హోరు దద్దరిల్లే శబ్దంతో ఖాళీ గిన్నె క్లోజప్‌లో కనిపించింది. 'అన్నంకావాలి' అంటూ ఇద్దరు పిల్లలు ఏడుపు లంకించుకున్నారు. హీరోయిన్ కెమెరావైపుచూస్తూ కుమిలిపోతోంది.

'అన్నం లేకపోతే ఏడవడం ఎందుకమ్మా? మనం తిన్నట్టు జొన్నరొట్టి తిని ఉండవచ్చుకదా!' నా వెనకనుంచి చిన్నపిల్లాడి కంఠం వినిపించింది.

'నోరు మూసుకుని సినిమాచూడవోయ్' అని కసురుకున్నాడు ఆ పిల్లాడి తండ్రి. ఆ కంఠాన్ని నేను పోల్చుకోగలిగాను. అది...ఉమాపతిది! ప్రొద్దున్న డబ్బు అప్పు అడిగిన ఉమాపతిది! పిల్లలని జొన్నరొట్టె తిని ఉండమన్న ఉమాపతిది! పిల్లలకి బట్టలు, భార్యకు చీరలూ కొనలేని ఉమాపతిది! ఇంట్లో పెట్టుకుని పాతిక రూపాయలు విలువచేసే సామానులేని ఉమాపతిది! హైయ్యస్ట్‌క్లాస్ టికెట్లుకొని ఫామిలీతోసహా పిక్చర్ రిలీజైన రోజే దర్జాగా చూస్తున్న ఉమాపతిది!

నాతల గిర్రున తిరిగిపోతోంది. ఇదెక్కడి వెర్రితనం. తిండానికి లేకపోయినా సినిమా అవసరమొచ్చిందా? ఈ డబ్బుంటే వారంరోజులు ఏ ఇబ్బందీ లేకుండా గడవక పోయేదా? లేకపోతే పిల్లాడికో జతబట్టలు రావా? ఇంట్లోకి సామాను సినిమాలు మానేస్తే సమకూరవా? ఇదెక్కడి అవివేకం? కడుపు కాలుతూండగా అప్పుచేసి మొదటిరోజు ఇంటిల్లిపాది సినిమాచూడాలా?

'మరి నువ్వుచేస్తున్న పని ఏమిటి?' హేళనగా అడిగింది అంతరాత్మ. 'నువ్వు అప్పుచేసి మొదటిరోజు చూడటంలేదా?'

'నా సంగతి వేరు' పలికాను నేను.

'అంతా ఒకటే! నువ్వూ ఇంట్లోకి బియ్యానికి లేకపోయినా అప్పుచేసి ఫస్ట్‌క్లాస్‌లో కూర్చుని చూస్తున్నావు సినిమా!'

'వాడు నలుగురు పిల్లలున్నవాడు. మరి నేనో?!'

'చాలా కాలం ఇలాగే ఉంటావా? ఇప్పుడు ఇలా అంటావు, అయ్యాక పిల్లలు పుట్టాక మానేయగలవా? మానలేవు. వాళ్ళు కూడా ఉమాపతి పిల్లలలాగా ఒంటి నిండా బట్టా, కడుపునిండా తిండి లేకుండా అవస్థ పడతారు. ఇప్పుడు చలాకీగా, ఆరోగ్యంగా, పుష్టిగా ఉన్న సౌజన్య చిరిగిన చీరలలో చిక్కి శల్యమై నీరసంగా ఉంటుంది. కానీ ఫస్ట్‌షో టిక్కెట్స్ అనగానే అప్పుచేసైనా అంతా వెళ్ళిపోతారు. ఇంటికి పోతారు. ఇంటికివచ్చి కాలే కడుపులతో పడుకుంటారు.'

'అవు, అవును, ఇంక ఏమీ మాట్లాడకు. అంతా అర్థం అయింది. ఈ సినిమా అనేది ఒక మాగ్నెట్ లాంటిది. అందర్నీ ఆకర్షించడమే దానిపని. కాని వస్తువు పరిధిలో ఉన్నప్పుడే దానికి ఆకర్షించే శక్తి ఉంటుంది. దాని పరిధి దాటిపోతే దానిని అది ఏమీ చేయలేదు. నేనుకూడా ఈ సినిమా అనే మాగ్నెట్ పరిధినుంచి తప్పించుకుంటాను. జీవితాన్ని సుఖవంతం చేసుకుంటాను. వినోదానికి పార్కులు, బీచ్, లైబ్రరీలు ఉండనే ఉన్నాయి. అంతగా అయితే మంచి సినిమాలు చూడవచ్చు. రిలీజైనవన్నీ చూడనక్కరలేదు' ఇలా నేను ఒక నిశ్చయానికి వచ్చేసరికి హాల్లో లైట్లు వెలిగాయి. తల వంచుకుని గబగబా బయటకు వచ్చేశాను.

బస్టాప్ రష్‌గా ఉంది. క్యూలో చివర ఉన్నాను నేను. మూడు బస్సులు వెళ్ళిపోయాయి. బస్టాపులో జనం పలచబడ్డారు. చుట్టూ చూస్తూ ఉండగా గోడమీదఉన్న ఒక పోస్టరు నా దృష్టి నాకర్షించింది. దగ్గరకువెళ్ళి చూశాను. సందేహం లేదు. అది హిట్ పోటతున్న నేను రెండుసార్లు మిస్ చేసిన హిందీ పిక్చరు. [illegible] రిలీజుల్లో దాన్ని చూడలేకపోయాను. ఈ మాటైనా తప్పకుండా చూడాలి. మార్నింగ్‌షో మాత్రమేట! రేపు శివరాత్రి కాబట్టి సెలవు. తప్పకుండా వెళ్ళాలి. ఇన్నాళ్ళకి నా ఇన్నాళ్ళకోరిక తీరబోతోంది.

ఇంతదుమ్ము మొహాన కొట్టి ముందు కెళ్ళిపోయింది సిటీ బస్సు. ఆలోచనలో పడి నేను గమనించలేదు. బస్సు మిస్‌చేసి నందుకు నేను విచారించలేదు. పైపెచ్చు మిస్‌చేసిన సినిమాను చూడబోతున్నందుకు ఆనందిస్తూ, ఆ వాల్ పోస్టర్‌కేసి తృప్తిగా చూస్తూ నిలుచున్నాను. ●